
2లో

## టీడీపీ సానుభూతిపరులు వైస్సార్సీపీలో చేరిక

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 15 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 56

# అక్కచెల్లెమ్మల మొహాల్లో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యం

- జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే అన్నా, మహిళలు
- లబ్దిపొందిన మహిళలు థ్యాంక్యూ సిఎం.... థాంక్యూ ఎమ్మెల్యే అంటు పోస్టర్ల ఆవిష్కరణ





అగ్ని న్యూస్,పొదిలి: మహిళా సాధికారతతో పాటు అక్క,చెల్లెమ్మల మొహాల్లో ఆనందం చూడటమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి,గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు.గురువారం పొదిలి దర్శి రోడ్డులోని శ్రీ మంజునాథ కల్యాణ మండపంలో పొదిలి, కొనకనమిట్ల మండలాలకు పొదుపు మహిళలకు నిర్వహించిన వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ పేద ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం మైనార్టీ ల కోసం ప్రవేశ పెట్టిన వైఎస్సార్ చేయూత పథకంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. 75వేల రూపాయలు నాలుగు విడతలుగా 2లో

# శభాష్ చంద్రశేఖర్...!

## - ఆయన దాతృత్వం వెలకట్టలేనిది...!



అగ్ని న్యూస్, పెద్దారవీడు: తాటిపర్తి చంద్రశేఖర్..ఆ పేరు ఇప్పుడు యర్రగొండ పాలెం నియోజకవర్గం లో ఏ గుండెను పలకరించినా వినిపిస్తోంది.మీ ఊరు కి మీ చంద్రశేఖర్ అన్న అనే దానికన్నా మన కోసం చంద్రశేఖర్ అన్న... అనే టైటిల్ ఆయనకి బాగా సూట్ అవుతుందని విశ్లేషకుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పశ్చిమ ప్రాంతం నియోజకవర్గంలో ఎందరో నాయకులను చూసాం.నిరంతరం ప్రజల కోసం శ్రమించే నాయకుడు చంద్రశేఖర్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారు అని, అలాంటి నాయకుడు రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోనే 2లో

# కందుల దే టీడీపీ సీటు

## - రెండవ జాబితా లో కందుల పేరు



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి పేరు ఖరారు అయ్యింది.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన రెండవ జాబితా లో మార్కాపురం నుంచి కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు నుంచి అశోక్ రెడ్డి పేర్లను ప్రకటించింది. దీంతో మార్కాపురం లోని కందుల ఇంటివద్ద గురువారం సాయంత్రం టీడీపీ అభిమానులు బాణా సంచా కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా మార్కాపురం సీటు విషయంలో గందరగోళం నెలకొంది. లండన్ కోటి పేరు, దీనికి ముందు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరు, తాజాగా మాజీ ఎయంసీ చైర్మన్ డీవీకృష్ణారెడ్డి పేరు తెరమీదకు వచ్చాయి.తర్జనభర్జనల తర్వాత ఎట్టకేలకు కందుల నారాయణరెడ్డి పేరు ను అధిష్టానం ప్రకటించింది.

RK అగ్నిన్యూస్ The Power Of Truth



## ముస్లింల తో కేపీ ఆత్మీయ సమావేశం



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని పెద్ద మార్కెట్ వద్ద ఉన్న షాదీఖానా లో గురువారం నిర్వహించిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ గెలవాలన్న ముస్లింల ఓట్లు కీలకం అని, మన ప్రభుత్వం రాగానే అన్ని నామినేటెడ్ పదవుల్లో ముస్లింలకు తగిన స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం వైసీపీ ముస్లిం నాయకులు కేపీ నాగార్జున రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్ పాల్గొన్నారు.

## దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో దివ్యాంగురాలికి చేయూత



అగ్ని న్యూస్,కొమరోలు: మండలం లోని బాదినేనిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు నరసకుమారికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జీవనోపాధి కల్పించారు. నరస కుమారి పుట్టుకతో వికలాంగురాలని కుటుంబానికి అండగా ఉన్నటువంటి భర్త దూరం కావడంతో రోజువారి కూలి పనులుచేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఆమె దీనగాదను విన్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శరత్ బాబు 50 వేల రూపాయల నగదుతో ఓచిన్న కిరాణాషాపు ఏర్పాటుచేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరస కుమారికి అండగా నిలిచిన దాతలు అందరికీ అధ్యక్షుడు శరత్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సిద్దయ్య, ట్రెజర్ కారుమంచి చిన్న పేరయ్య, సభ్యులు కామూరి శివరాం రెడ్డి, చంద్రశేఖర్, మయూరి, ఫ్రాన్సిస్, పుల్లయ్య, సంజీవిని అనాథాశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ సానుభూతిపరులు వైస్సార్సీపీలో చేరిక

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు మండలం సంజీవరావుపేట గ్రామంలో టిడిపి నుండి దాదాపు 21 కుటుంబాలు గిద్దలూరు వైసీపీ సమన్వయకర్తకేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ లో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. టీడీపీ పార్టీని వీడిన వారిలో సిరిగిరి దిబ్బయ్య, వేములపాటి చెన్నయ్య, వేములపాటి కేసన్న, వేములపాటి శేఖరు వేములపాటి పిచ్చయ్య రాచకొండ ప్రసన్న ,సిరిగిరి ఓబులేసు, రాచకొండ కాశీ, తమిదల కోటీశ్వర రెడ్డి , గంగారపు నాగిరెడ్డి, శీలం సుధాకర్ రెడ్డి మొదలైన వారున్నారు.

## అక్కచెల్లెమ్మల మొహాల్లో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యం

అందించిన ఈపథకం ద్వారా మహిళలు తమ కుటుంబాన్ని మంచి ఆర్థిక పటిష్టతోటి ముందుకు తీసుకెళ్లాలని కోరారు కొనకనమిట్ల మండల పరిధిలోని 2,234 గ్రూప్ మహిళలకు రూ. 4,18,87,500 కొట్ల రూపాయలు,పొదిలి మండల పరిధిలోని 2,650 గ్రూప్ మహిళలకు రూ. 4,98,0000 చెక్కులను ఎమ్మెల్యే అన్నా పంపిణీ చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం వైసీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం లబ్ధిపొందిన మహిళలు థాంక్యూ సీఎం సార్.... థాంక్యూ ఎమ్మెల్యే సార్...అంటూ మహిళలు ప్లకార్డులు పట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం ముఖ్య మంత్రి జగనన్న చిత్ర పటానికి ఎమ్మెల్యే అన్నా, పొదుపు గ్రూప్ మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, ఎమ్మెల్యే అన్నా కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలు, పలువురు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, మండల కన్వీనర్ లు, కమిటీ సభ్యులు, జెసియస్ ఇంచార్జ్ లు, వైసీపీ అనుబంధ విభాగ కమిటీ సభ్యులు, గ్రూప్ మహిళలు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

## శభాష్ చంద్రశేఖర్...! - ఆయన దాతృత్వం వెలకట్టలేనిది...!

అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పలువురు వైసిపి నాయకులు కొనియాడుతున్నారు.సమస్య ఏదైనా సరే పరిష్కరించే బాధ్యత ఆయన సొంతం. విషయానికొస్తే.., పెద్దారవీడు మండలం గుండంచర్ల కాటమరాజు తాండాలో పెద్దపులి దాడిలో అవును కోల్పోయి నష్టపోయిన రాములు నాయక్ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థికసాయం చేసి మరోసారి ఆయన దాతృత్వాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ చాటుకున్నారు.ఆయనతో పాటు స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ఇండ్ల భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోషన్ పఖ్వాడ పై అవగాహనా కార్యక్రమం






అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల కేంద్రము తర్లుపాడు లోని స్థానిక ఎస్ సి పాలెం లో గల అంగన్వాడీ కేంద్రం వద్ద సూపర్ వైజర్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో పోషన్ పఖ్వాడ పై మహిళలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ్ అభియాన్ అనేది పోషణ్ 2.0 యొక్క ముఖ్యమైన స్తంభమని ఇది పోషణ కోసం సమిష్టి చర్య దిశగా కమ్యూనిటీలను ఉత్తేజపరిచేందుకు జన్ ఆందోళన్ వ్యూహాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. జన ఆందోళనలో భాగంగా భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఐదవ పోషణ్ పఖ్వాడను 20 మార్చి 2024 నుండి 3 ఏప్రిల్ 2024 వరకు నిర్వహిస్తోంది. ఈ పోషన్ పఖ్వాడా మినుములపై అవగాహన పెంచడం, వృద్ధి పర్యవేక్షణపై దృష్టి సారించిందన్నారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రమోషన్, సక్షం అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ పనిని వేగవంతం చేయడం, మరింత ప్రత్యేకంగా మిల్లెట్ ఆధారిత ఆహారాలను అనుబంధ పోషకాహారంతో అనుసంధానం చేయడానికి డ్రైవ్‌ల ద్వారా పోషకాహార భద్రత కోసం మిల్లెట్స్ ను ప్రోత్సహించడం ప్రాచుర్యం పొందడం, గృహ సందర్శనలు ఆహార ప్రదర్శన ప్రధాన దశకు చేరుకుంది అని తల్లులకు, గర్భినీలకు,చిన్నారులకు మంచి ప్రోటీన్లు పోషకాహారం అందించటమే పోషన్ పక్వాడ లక్ష్యం అని అన్నారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ ఏర్పాటు చేసిన ప్రోటీన్ల తో కూడిన పోషకాహారాన్ని గర్భిణీలకు అందజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ పద్మావతి, లలిత, సత్యనారాయణమ్మ, అచ్చమ్మ, నాసరమ్మ, శివ గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్ళీ రావాలి





- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని మార్కాపురం వైసీపీ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని ఎస్ వి బి సి కాలనీలో గల డ్వాక్రా బజారులో వైయస్సార్ చేయూత పథకం కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం, తర్లుపాడు మండలాలు,మార్కాపురం పట్టణం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం వైకెపి ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఎపిఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను కేవలం రెండు పేజీల మేనిఫెస్టోలో పొందుపరచి వాటిలో 100 శాతం హామీలను నెరవేర్చారని అన్నారు. 2014 నుండి 2019 వరకు పరిపాల చేసిన టిడిపి ప్రభుత్వం మోసపు మాయమాటలతో ప్రజలను వంచించిందని అన్నారు.అటువంటివారు మళ్లీ మోసం చేసేందుకు ప్రజలకు వద్దకు వస్తున్నారని అటువంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మంచి సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని కోరారు. ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు అనేక సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. విద్య, వైద్యం, వ్యవసాయాన్ని అన్ని విధాల అభివృద్ధిపథంలో సీఎం జగన్ నడిపించాడు అని అన్నారు. సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలను వైసిపి ప్రభుత్వం అందించిందన్నారు. అనంతరం వైయస్సార్ చేయూత మార్కాపురం మండలం, తర్లపాడు, మార్కాపురం పట్టణానికి చెందిన 5456 మంది లబ్ధిదారులకు ఐదు కోట్ల 11 లక్షల 18 వేల పన్నెండు వందల యాభై రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మార్కాపురం తర్లుపాడు ఎంపీపీలు బండి లక్ష్మీదేవి, సూరెడ్డి భూలక్ష్మి, జడ్పిటిసిలు నారు బాపన్ రెడ్డి,వెన్న ఇందిరా,మార్కెట్ యార్డ్ చైర్మన్ షంషీర్ అలీ బేగ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## 17న చిలకలూరిపేట లో నిర్వహించే సభను విజయవంతం చేయండి

- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి,పార్టీ పరిశీలకులు శాసనాల



అగ్ని న్యూస్,దర్శి: ఈనెల 17వ తేదీ చిలకలూరిపేటలో జరిగే టిడిపి , బిజెపి,జనసేన మిత్రపక్షాల అధ్వర్యంలో జరుగు బహిరంగ సభకు నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, నియోజక వర్గ పార్టీ పరిశీలకులు శాసనాల వీర బ్రహ్మం పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తదితర కూటమి అగ్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా, సుమారు పది లక్షలమంది పాల్గొనే సభను దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గోరంట్ల రవికుమార్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, బ్రహ్మం చౌదరి, కంచర్ల కాశయ్య , దర్శి మండల అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి గా కమ్యూనిటీ హెల్త్ సెంటర్

- వైకాపా ఇన్చార్జి చంద్రశేఖర్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఇకపై వంద పడకల ఆసుపత్రిగా యర్రగొండపాలెం కమ్యూనిటి హెల్త్ సెంటర్ మారనుందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఎర్రగొండపాలెం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 100 పడకల ఆసుపత్రిని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ఊరు–మన బడితో పాఠశాలలను ఆధునీకరిస్తూనే ప్రభుత్వ వైద్యాన్ని పల్లెలకు చేరువ చేసిందని ఆయన అన్నారు.అందులో భాగంగా ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్న చోట మినహా సబ్ సెంటర్లన్నీ పల్లె దవాఖానలయ్యాయి. అక్కడ డాక్టర్,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే మెరుగైన వైద్య సదుపాయాల కోసం నియోజకవర్గంలో ఏరియా ఆసుపత్రి లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నదన్నారు.ఆ ఇబ్బందులను తీర్చేందుకు ఏరియా ఆసుపత్రిని తీసుకొచ్చారన్నారు.ఇప్పటి వరకు ఉన్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వందపడకల ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం మార్చిందన్నారు. ఈ మేరకు రూ.కోట్ల వ్యయంతో ఆసుపత్రిభవనంతో పాటు 100 పడకల కోసం బెడ్స్, అత్యాధునిక వైద్య పరికరాలు ఇతర మౌలిక సదుపాయలను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారన్నారు. ఇది పూర్తయితే అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి నిపుణులైన వైద్యులతో పాటు నర్సింగ్ స్టాఫ్, సపోర్టింగ్ స్టాఫ్, వైద్య పరీక్షల కోసం ల్యాబ్ తదితరాలన్నీ అందుబాటులోకి వచ్చి వస్తాయన్నారు.గర్భిణులతోపాటు వివిధ దీర్ఘకాలిక జబ్బులతో బాధ పడే వారికి ఎంతో ఉపయోగకరంగా మారనుందన్నారు.అదేవిధంగా ఇక్కడి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందికి కూడా వెసులుబాటు కలుగుతుందని,ఇప్పటివరకు గర్భిణులు, ఇతర వ్యాధి గ్రస్తులను దూర ప్రాంతాలకు తీసుకువెళ్లేవారన్నారు.ఇప్పుడు ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రి రావడం ద్వారా నియోజకవర్గంతో పాటు నియోజకవర్గ గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందన్నారు.2018లో ఇచ్చిన హామీ మేరకు ఏరియా ఆసుపత్రిని మంజూరు చేయించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర పరిశీలకులు ప్రసన్న కుమార్**



అగ్ని న్యూస్,మార్కాపురం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని రాష్ట్ర పరిశీలకులు ప్రసన్న కుమార్ స్పష్టం చేశారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణాధికారుల సిఎస్ , డి ఓ, యం ఈ ఓ ల సమావేశం గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశీలకులు యం.ఆర్. ప్రసన్నకుమార్ (డైరెక్టర్ ఆఫ్ లైబ్రరీస్), జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర,అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ఎం.శివ కుమార్ రెడ్డి, మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి ఎ.చంద్రమౌళీశ్వర్, ఒంగోలు ఉప విద్యాశాఖాధికారి రోజా రాణి, ఎంఈఓలు టి.కిషోర్, డి. వెంక రెడ్డి, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొని ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వహణ గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగు సూచనలు అందజేశారు.పదో తరగతి పరీక్షా కేంద్రాలన్నింటినీ నో సెల్ పొన్ జోన్ గా ప్రకటించబడినవి కనుక, పరీక్ష విధులలో ఉన్న ఏ వ్యక్తి వద్ద కూడా సెల్ఫోన్ ఉండకూడదని, విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని, ఉదయం 8:45 నిమిషములకు విద్యార్థులందరూ పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలు తెచ్చునపుడు, జవాబు పత్రాలను పోస్టాఫీస్ లో ఇచ్చేవంకు పోలీస్ ఎస్కార్ట్ తోనే ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, జిరాక్స్ షాపుల మూసివేత, హెల్త్ ఏ ఎన్ ఎంల ఏర్పాటు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏ విద్యార్థి కూడా నేల మీద కూర్చొని రాయకూడదని, ప్రతి పరీక్షా కేంద్రంలో తగినన్ని బల్లలు, ఫ్యాన్లు, లైట్లు త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని చీఫ్ డిపార్ట్మెంటల్ అధికారులు మరియు ఎంఈఓ లకు సూచించడం జరిగింది.మార్కాపురం డివిజన్లోని 90 పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించినట్లుగా మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సూచనలు, పరీక్షకు ముందు, పరీక్ష జరిగేటప్పుడు పరీక్ష ముగిసిన అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇన్విజిలేటర్లకు 17న ప్రతి పరీక్షా కేంద్రంలో సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణకు సంబంధించిన సూచనలు చేయవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్లోని మండల విద్యాశాఖ అధికారులు, 90 పరీక్షా కేంద్రాల చీఫ్, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని నేరుగా లబ్ధిదారుల చెంతకు చేర్చిన ఏకైక నాయకుడు జగనన్నే

**- వైకాపా ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్**




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఎన్నికల సమయంలో కొందరు తామది చేస్తాం ఇది చేస్తామంటూ దైనందిన పబ్బం గడుపుకోవడానికి అడ్డగోలు హామీలు ఇస్తుంటారని వారిని నమ్మవద్దని. వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో కేంద్ర రాష్ట్ర నిధులతో మంజూరైన 35 లక్షల రూపాయల విలువ కలిగిన ట్రై సైకిళ్లు బ్యాటరీ మోటార్ సైకిల్ లను ఆయన, దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 బ్యాటరీ వాహనాలు ,26 ట్రై సైకిల్స్, 35 వీల్ చైర్ లను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవన్నీ జగనన్న కానుక అని ఈ సందర్భంగా వారికి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు వర్తమానాలలో ఏ ప్రభుత్వం ఏ నాయకుడు చేపట్టని రీతిలో సంక్షేమ ఫలాలను అభివృద్ధి చేసి అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలు దరిచేర్చిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. నియోజకవర్గంలో 1,67,000 మంది ఓటర్లు ఉంటే 1,80,000 మందికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకం వారి దరిచేర్చిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్నారు.గత ప్రభుత్వాలలో ఏ ఒక్కరికి చిన్నపాటి సమస్య వచ్చిన జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగే వారిమని ప్రస్తుతం ఆ పద్ధతి లేకుండా అర్హులై ఉంటే చాలు పార్టీలు కులమతాలకు అతీతంగా నేరుగా లబ్ది వారి అకౌంట్లో చేరుతుందన్నారు. అర్హులై వుంటే చాలు వారి అభివృద్ధి నాకు మాత్రమే తెలుసు అంటూ ప్రతి ఒక్కరిని ఆదరించిన పార్టీ వైయస్సార్సీపి ప్రభుత్వం అన్నారు. తప్పుడు విధానాలతో అధికార దాహం కోసం తెదేపా తిరిగి అధికారం చేపట్టడానికి అడ్డగోలు హామీలు ఇస్తున్నారని వారిని నమ్మవద్దని హెచ్చరించారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో ఐదు లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల చెంతకు చేర్చిన ఏకైక ప్రభుత్వం నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. పాఠశాలల పునరుద్ధరణతో పాటు రైతు భరోసా కేంద్రాలు విలేజ్ క్లినిక్లు ప్రతి కార్యక్రమం గ్రామాలలో ప్రజల చేరిందన్నారు. ముఖ్యంగా గతంలో దివ్యాంగులు గాని పెన్షన్ దారులు కానీ తమ పెన్షన్లకి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసే వారిని కానీ ఆ పద్ధతి లేకుండా నియోజకవర్గంలోని 4780 మంది దివ్యాంగులకు వారి గృహాల వద్దనే పెన్షన్ అందజేస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వాలలోపెన్షన్ పొందడానికి ఎన్ని రకాలుగా మనం ఇబ్బంది పడ్డామో గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు.. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాలెట్ ఓట్లను మంజూరు చేసిందని 12 డి ఫారం ను మంజూరు చేసిందన్నారు. ప్రతి ఒక్కరు నియోజకవర్గంలో ఉన్న 4780 మంది దివ్యాంగులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీరిలో బ్యాలెట్ ఓట్లకు అర్హులని మిగిలిన 2100 ఫారం ఎయిట్ పూర్తిచేసుకుని తమ బ్యాలెట్ ఓట్లకి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. బూత్ లెవెల్ అధికారులతో సంప్రదించాలని ఆయన తెలిపారు. అనంతరం వాహనాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, త్రిపురాంతక క్షేత్రం చైర్మన్ ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, సర్పంచి రామావత్ అరుణాబాయి, నాయకులు జబీబుల్లా, నరెడ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరికలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండలంలోని అమానిగుడి పాడు గ్రామ సర్పంచ్ వైదన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, వైసీపీ తరపున ఎంపీటీసీ గా పోటీ చేసిన ఎనుములేటి వెంకట కోటయ్యతో పాటు మందా సుబ్బరాయుడు, ఎనుములేటి బెంజిమెన్, మందా కొండయ్య, చాట్ల సుధాకర్ లు గురువారం యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ అభ్యర్థిగా ఉన్నప్పటి నుండి వైసీపీ కి కష్టపడినా తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతో, అలాగే తమ గ్రామ అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని అందుకే తాము టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వైకాపా కార్యాలయం ఓ వేదిక

### - ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యాలయం ఒక వేదికగా ఉపయోగపడాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. యర్రగొండపాలెం లో నూతనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వైయస్సార్ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, పార్టీ నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన వల్ల మేలు జరిగి ఉంటే ఓట్లు వెయ్యండని నిర్భయంగా ప్రజలను అడుగుతుంటే.. అలా అడిగే ధైర్యం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు ఉందా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు నాయుడు పాలనలో ఆయన ప్రజలకు చేసిన వాగ్దానాలలో ఒకటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. అదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు మళ్లీ మినీ మ్యానిఫెస్టో అంటూ ప్రజలనుమోసంచేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆళ్ళ ఆంజనేయ రెడ్డి, కిరణ్, పద్మా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గిద్దలూరు టీడీపీ అభ్యర్థిగా ముత్తుముల



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించింది. గిద్దలూరు నుంచి జనసేన అభ్యర్థి పోటీ చేస్తారు అని ప్రచారం జరిగింది. ఎట్టకేలకు అధిష్టానం గురువారం ప్రకటించిన రెండవ జాబితా లో అశోక్ రెడ్డి పేరును ప్రకటించడంతో పార్టీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అయింది.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## కాటంరాజు తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం లోని చింతగుంట్ల శ్రీ
ఆంజనేయ స్వామి దేవస్థానంలో కాటంరాజు తిరునాళ్ల మహో
త్సవ ఏర్పాట్లపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించ
డం జరుగుతుందని కాటంరాజు సేవాసమితి సభ్యులు తెలిపార
ు. ఈ సమావేశానికి మార్గ దర్శకులు, గౌరవ అధ్యక్షులు, న్యా
య సలహాదారులు, కమిటీ సభ్యులు,శాశ్వత సభ్యులు,ఆచార
గ్రామ పెద్దలు, పూజరులు,యాదవ పెద్దలు, కాటంరాజు యా
దవ యువత, కాటంరాజు భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని
విజయవంతం చేయాలని కోరారు. అంతే గాక కాటంరాజు తిర
ునాళ్ల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తీసుకోవలసిన జాగ్రత్తల
పై సూచనలు ,సలహాలు అందజేయాలని,అన్నదాన కార్యక్రమా
నికి దాతలు ముందుకు రావాలని కోరారు. సాంస్కృతిక కార్యక్ర
మలు ట డ్రామాలు, కోలాటం మరియు భజన ఉ నిర్వహించ
డం జరుగుతుందని గ్రామాల వారీగా, మండలాల వారీగా
ఎవరైనా దాతలు పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం



అగ్ని న్యూస్, గిద్దలూరు: జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, గిద్దలూరు నందు గురువారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు మహోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ్ రెడ్డి అధ్యక్షతన అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల కమిటీ చైర్మన్ యం.బాలు నాయక్, నగర పంచాయతీ కమిషనర్ వి. శ్రీనివాసరావు, మార్గదర్శిని జిల్లా పర్యవేక్షకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి హాజరై విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సంసిద్ధులు కావాలనే విషయం గురించి వివరించారు. విద్యార్థులకు బోధించు సంబంధిత సబ్జక్టు టీచర్స్ పరీక్షల లోని మెలకువలను గురించి విద్యార్థులకు వివరించారు. పదవతంగతి విద్యార్థులకు ఒంగోలులోని సరస్వతి జూనియర్ కళాశాల యాజమాన్యం వారు డొనేట్ చేసిన ఎగ్జామ్ ప్యాడ్స్ విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా సాంస్కృత కార్యక్రమంలో పాల్గొని ఆనందించారు.




## ప్రజా గళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




అగ్ని న్యూస్,మద్రిపూడి : చిలకలూరిపేట ప్రజా గళం కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలనీ కొండేపి నియోజకవర్గం లో మద్రిపూడి మండలం పరిశీలకులు, ప్రకాశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి, గుమ్మ గంగరాజు కోరారు. మద్రిపూడి మండల అధ్యక్షులు చేరెడ్డి నర్సారెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దారవీడు మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాగాల ఈశ్వర్ కుమార్, మాజీ జడ్పీటీసీ తుళ్లూరి నరసింహం, మాజీ ఎంపీపీ ఎ రామూతుల శ్రీను, రేగుల వీరనారాయణ, వెంకటరెడ్డి, ఏడుకొండలు,కిష్టయ్య, రామయ్య, శ్రీను,కొండల్, నాయకులు పాల్గొన్నారు.



## జంగం రెడ్డి పల్లిలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

అగ్ని న్యూస్, తర్లుపాడు: మార్కాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ (సూపర్ సిక్స్ పథకాలు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తర్లుపాడు మండలం లో జంగంరెడ్డిపల్లి, లింగారెడ్డికాలనీ గ్రామలలో ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సందర్భంగా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలైన ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలతో పాటు తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడమే గాక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం,ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని తెలిపారు.పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమలో కేతగుడిపి, జంగంరెడ్డిపల్లి, లింగారెడ్డి కాలనీ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)

## హంస వాహనంపై విహరించిన
### శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని శ్రీ జగదాంబ సమేతమార్కండేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మ వార్లు హంస వాహనంపై పురవీధుల్లోవిహరించారు. ఆది దంపతులను దర్శనం చేసుకొన్న భక్తులు భక్తి పారవశ్యంతో మునిగి పోయారు. అర్చకులు తేజ శర్మ, ఆంజనేయ శర్మ లు ఉత్సవమూర్తులను నేత్ర పర్వంగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, దర్మకర్తలు కార్యక్రమం పర్యవేక్షించారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)